ఎట్టకేలకు ఎంఈవోల నియామకం

మండల నోడల్ అధికారులకు పూర్తిస్థాయి బాధ్యతలు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎంఈవోలను నియమించింది. ఈమేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 21 మండలాలకు కేవలం ముగ్గురు మాత్రమే పూర్తిస్థాయి ఎంఈవోలు ఉన్నారు. వీరే ఐదు నుంచి ఆరేడు మండలాలలకు అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆరు నెలల క్రితం మండల విద్యాధికారులు లేని మండలాల్లో మండల నోడల్ అధికారుల పేరిట ప్రభుత్వం సీనియర్ హెచ్ఎంలను నియమించింది. ఇబ్బందులు ఏదురవుతున్నాయని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు స్పందించి మండల నోడల్ అధికారులుగా కొనసాగుతున్న వారిని పూర్తిస్థాయి ఎంఈవోలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాలోని మండల విద్యాధికారులు వీరే..

మండలం	ఎంఈవో
మెదక్	నీలకంఠం
శివ్వంపేట	బుచ్చానాయక్
వెల్దుర్తి	యాదగిరి
నర్సాపూర్	తారాసింగ్
కొల్చారం	సత్యనారాయణ
మాసాయిపేట	ధర్మపురి
రేగోడ్	గురునాథ్
పెద్దశంకరంపేట	వెంకటేశం
అల్లాదుర్గం	ధనుంజయ
కౌడిపల్లి	బాలరాజు
చిలిపిచెడ్	విఠల్
చేగుంట	నీరజ
నార్సింగి	రామకృష్ణ
తూప్రాన్	సత్యనారాయణ
చిన్న శంకరంపేట	పుష్పవేణి
మనోహరాబాద్	మల్లేశం
హవేళీఘనపూర్	మధుమోహన్
పాపన్నపేట	ప్రతాప్‌రెడ్డి
టేక్మాల్	సుజాత
రామాయంపేట	శ్రీనివాస్
నిజాంపేట	యాదగిరి

ఉద్యోగోన్నతులు లేని కారణంగానే..

విద్యాశాఖలో కొంత కాలంగా ఏకీకృత సర్వీస్ రూల్స్ కారణంగా ఉద్యోగోన్నతులు ఆగిపోయాయి. దీంతో ప్రభుత్వం ఆరు నెలల క్రితం ఎంఈవోలు లేని మండలాల్లో సీనియర్ హెచ్ఎంలను మండల నోడల్ అధికారులుగా నియమించింది. ప్రస్తుతం వారినే ఎంఈవోలుగా బాధ్యతలు అప్పజెప్పింది.

సీనియర్ టీచర్లనే ఎంఈవోలుగా నియమించాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25: సీనియర్ టీచర్లనే ఎంఈవోలుగా నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. సీనియర్లను కాకుండా జూనియర్ ఉపాధ్యాయులను నియమించడం సరికాదన్నారు. బుధవారం డీఈవో రాధాకిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

మెడికల్ కౌన్సెలింగ్ ప్రారంభం

మెదక్, సెప్టెంబర్ 25(నమస్తే తెలంగాణ): ప్రభుత్వ మెడికల్ కళాశాల మెదక్‌లో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ రవీంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్‌లో ఏడుగురు విద్యార్థులకు నలుగురు జీఎంసీ మెదక్‌లో, ఇద్దరు కేరళ నుంచి, ఒకరు హర్యాణా, రాజస్తాన్ నుంచి వచ్చారని తెలిపారు. కళాశాలకు కావాల్సిన అన్ని ఫ్యాకల్టీలను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు. పేదలకు వైద్యం అందించే దిశగా మెదక్‌లో మెడికల్ కాలేజీని సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, సెప్టెంబర్ 25: శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన ఎన్.రవీందర్‌గౌడ్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. ఆయన సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో మంజూరు అయిన రూ. 37,500 చెక్కును బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, సీనియర్ నాయకులు హనుమంత్‌రెడ్డి, అమర్‌సింగ్, కుంట లక్ష్మణ్, నర్సింహారెడ్డి, మహిపాల్‌రెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీశైలం, గడ్డం ముత్యంరెడ్డి, భిక్షపతిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

పోలీస్ డ్యూటీ మీట్‌పై పరీక్ష



పోలీస్ డ్యూటీ మీట్‌ను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 25: డీజీపీ ఆదేశాల మేరకు ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో బుధవారం పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించినట్లు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి కొన్ని టెస్టుల్లో ప్రతిభ కనబర్చిన వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్‌కు ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు.

చేప పిల్లల పెంపకంపై అవగాహన

చేప పిల్లల నర్సరీ హౌస్‌లను వీక్షిస్తున్న విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25: చేపపిల్లల పెంపకంపై బీఎస్సీ, బీజెడ్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు మత్స్య శాఖ ఏడీ మల్లేశం అవగాహన కల్పించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. నర్సరీలు, బ్రీడింగ్ కుంటలు, హచ్చింగ్ జార్లను చేప పిల్లల పెంపకంలో ఎలా ఉపయోగిస్తారో వివరించారు. జూన్, జూలైలో ఎదిగిన చేపలకు హార్మోన్లను ఇంజక్షన్ రూపంలో ఇచ్చి చేప విత్తనాలను సేకరించే పద్ధతులు, రవాణా విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులతో పాటు అధ్యాపకులు విశ్వనాథం, వినోద్‌కుమార్, నాగరాణి పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

- ప్రగతిపథంలో దూసుకుపోతున్న మహిళా సంఘాలు
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, (నమస్తే తెలంగాణ)/నర్సాపూర్/చేగుంట, సెప్టెంబర్ 25: మహిళా సాధికారతే లక్ష్యంగా జిల్లా సమాఖ్య సంఘాలు ప్రగతి పథంలో దూసుకుపోవడం శుభ పరిణామమని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మెదక్ జిల్లా సమాఖ్య 7వ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13063 మహిళా సంఘాల గ్రూపులు ఉన్నాయని, 2024-25 సంవత్సరంలో రూ.214 కోట్ల రుణాలు అందించామన్నారు. సభ్యులు వంద శాతం అక్షరాస్యత సాధించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, నర్సాపూర్, హవేళీఘనపూర్, మెదక్ మండలాల అధ్యక్షురాళ్లు, ఏపీఎంలను కలెక్టర్ సన్మానించి, మెమోంటోలు అందజేశారు.

చేగుంట మహిళా సంఘం అధ్యక్షురాలు సునీతను సన్మానిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మమతను సన్మానిస్తున్న కలెక్టర్

కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్‌రావు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సరస్వతి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

- అవగాహనతో సమస్యలు పరిష్కరించుకోవాలి: జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సంపత్

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 25: తాగునీటి సరఫరాలో వాటర్‌మెన్‌లు అవగాహనతో వ్యవహరించి, రోజూ సరఫరా అయ్యేలా చూడాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సంపత్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్‌మెన్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సరఫరా సమయంలో ఏవైనా ఇబ్బందులుంటే ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సంపత్, డీఈ విజయభాస్కర్‌రెడ్డి అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా వాటర్‌సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పల్లవి, ఏఈ రాజు తదితరులు ఉన్నారు.

వాటర్‌మెన్‌కు మిషన్‌భగీరథ నీటి అవశక్యతపై పుస్తకాలు అందజేస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

వాటర్‌మెన్‌లకు నాలుగు రోజుల శిక్షణ

టేక్మాల్, సెప్టెంబర్ 25: గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వాటర్‌మెన్‌లు పని చేయాలని ఎంపీవో రియాజోద్దీన్ ఆదేశించారు. మండల సమావేశ మందిరంలో నల్ జల్ మిత్ర కార్యక్రమంలో భాగంగా వీరికి నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు చేతిపంపుల నిర్వహణ, వాటి మరమ్మతులకు సంబంధించి శిక్షణ కొనసాగింది. చేతిపంపులు చెడిపోయినప్పుడు వాటిని బాగుచేసి అందుబాటులోకి తీసుకురావాలని శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ, మండలంలోని వాటర్‌మెన్‌లు ఉన్నారు.

టేక్మాల్: చేతి పంపుల నిర్వహణపై గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం

వేర్వేరు ఘటనల్లో ఏడుగురు మృతి

వేర్వేరుగా ముగ్గురు రైతులు, చెరువులో పడి ఒకరు, వాగులో పడి ఒకరు, ఆటో ఢీకొని ఒకరు, మనస్తాపానికి గురై ఒకరు మృతి

పెద్దశంకరంపేట్, సెప్టెంబర్ 25: తిరుమలాపూర్ చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. ఏఎస్సై సునీత కథనం ప్రకారం.. పెద్దశంకరంపేటకు చెందిన అవుసలి శ్రీనివాస్‌చారి (58) టైలరింగ్ చేస్తూ జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటికెళ్లాడు. బుధవారం ఉదయం అతని మృతదేహం తిరుమలాపూర్ చెరువులో తేలియాడడంతో స్థానికులు, కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుమారుడు మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీనివాస్‌చారి (ఫైల్)

వాగులో దూకి వ్యక్తి ఆత్మహత్య

శివ్వంపేట, సెప్టెంబర్ 25: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ గ్రామ వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని శభాష్‌పల్లి గ్రామానికి చెందిన పడిగె బాబు (32) రెండు నెలలుగా ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. దీంతో ఇంట్లో తరుచూ గొడవలు పడుతుండేవాడు. ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 24న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పిల్లిగుండ్ల మిత్తడివాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం వాగులో మృతదేహం దొరకింది. మృతుడి భార్య పడిగె మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైకును ఆటో ఢీకొని వ్యక్తి మృతి

మెదక్‌రూరల్, సెప్టెంబర్ 25: ఆటో, బైకును ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ మండలం మక్తభూపతిపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ల మల్లేశం (34) కొల్చారం మండలం కొంగోడ్ గ్రామానికి చెందిన మేకల ఎల్లంతో కలిసి హవేళిఘనపూర్ మండలంలోని ఫరీద్‌పూర్ శివారులోని సర్ధన వైపు నుంచి బైకుపై వస్తున్నారు. మెదక్ వైపు నుంచి వస్తున్న ఆటో బైకును ఢీకొట్టింది. దీంతో కర్రోళ్ల మల్లేశం అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు.

కర్రోళ్ల మల్లేశం (ఫైల్)

ఆగివున్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

నరేశ్‌గౌడ్ మృతదేహం

ఆగివున్న లారీని ఢీకొన్న ఘటనలో ఆటో ట్రాలీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంగబాద్ తండా శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ మండలం చిన్న చింతకుంటకు చెందిన నరేశ్‌గౌడ్ (35) రామాయంపేట్ వైపు నుంచి వస్తుండగా లారీకి సిగ్నల్స్ లైట్లు లేకపోవడంతో లారీని ఆటోట్రాలీ ఢీ కొట్టింది. దీంతో నరేశ్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కరెంటు తీగ తెగపడి రైతు మృతి

పొలంవద్దకు వైర్లు తెగాపడి విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. హవేళీ ఘన్‌పూర్ మండలంలో ని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన రైతు రాజు (28) తన పొలం వద్దకు వెళ్లాడు ఈ క్రమంలో కరెంట్ వైర్లు తెగి రైతుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు.

రమేశ్ మృతదేహం

మనస్తాపానికి గురై యువకుడి ఆత్మహత్య

తూప్రాన్, సెప్టెంబర్ 25: మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివానందం కథనం ప్రకారం... తూప్రాన్ మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన జంగం వంశీ (18) ఈ నెల 21న వినాయక నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నాడు. దీంతో అతడిని తండ్రి మందలించాడు. మనస్తాపం చెందిన అతడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బంధువులు అతడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

కాల్వలోపడి రైతు మృతి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 25: ప్రమాదవశాత్తు ఒడ్డుపై నుంచి కాల్వలో పడి ఊపిరాడక ఓ రైతు మృతి చెందిన ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాలిపేటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. శాలిపేట గ్రామానికి చెందిన బుస రమేశ్ (45) మంగళవారం మధ్యాహ్నం తాను పొలం వద్దకు వెళ్లి పెద్దమ్మ కుంటలో చేపలు పట్టుకొస్తానని ఇంట్లో భార్యకు చెప్పి వెళ్లాడు. సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం కాల్వలో పడి ఉన్న రమేశ్ మృతదేహాన్ని చూసి పక్క రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రమాదవశాత్తు ఒడ్డుపై నుంచి కాల్వలోకి జారిపడి ఊపిరాడక మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతుడికి భార్య మైసమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య మైసమ్మ ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య రంగంలో ఫార్మాసిస్టులదీ కీలక పాత్ర

మెదక్ మున్సిపాలిటీలో ర్యాలీలో పాల్గొన్న ఫార్మాసిస్టులు

నర్సాపూర్/మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25: వైద్య రంగంలో వైద్యుల తరువాత స్థానంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర ఫార్మాసిస్ట్ కౌన్సిల్ సభ్యుడు తోడుపునూరి రాజు అన్నారు. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చాంబర్ ఆఫ్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, మెదక్ ఏరియా అధ్యక్షుడు రాగం శ్రీనివాస్, బాధ్యులు జుబేర్ అహ్మద్, లక్ష్మీనారాయణ, రమణ, మనోహర్, శ్రీనివాస్, శ్రీహరి, రాధాకిషన్, అశోక్ పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రెసిడెంట్ ఆఫ్ డ్రగ్ ఇన్స్‌ఫెక్టర్ ఎం. చంద్రశేఖర్, మెదక్ డ్రగ్ ఇన్స్‌ఫెక్టర్ పి.చంద్రకళ అలాగే డ్రగ్ ఇన్స్‌ఫెక్టర్ సీడీఎస్‌సీవో నిశాంత్ పాల్గొన్నారు. వాతావరణాన్ని కలుషితం చేసే రసాయనాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్, కన్వీనర్ రాజశేఖర్, కో-ఆర్డినేటర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

సర్కారు బడికి బ్రదర్స్ చేయూత

చిలిపిచెడ్, సెప్టెంబర్ 25: చిలిపిచెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బ్యాండ్, ఫర్నిచర్‌ను చండూర్ గ్రామానికి చెందిన చౌట కూరి గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి బ్రదర్స్ బుధవారం అందజేశారు. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా యూత్ మాజీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి పుట్టిన రోజును పుస్కరించుకుని ఆయన బ్రదర్ గోవర్ధన్‌రెడ్డి రూ.35 వేల సామగ్రిని అందజేసినట్లు హెచ్ఎం వేదశ్రీ తెలిపారు. కార్యక్రమంలో టీచర్స్ రమేశ్, ఆదినారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

శివ్వంపేట, సెప్టెంబర్ 25: చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన చోటు మృతిచెందాడు. బుధవారం మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా రూ.10వేల ఆర్థికసాయాన్ని చోటు కుటుంబానికి అందించారు.

జీవో నెంబర్ 25ను రద్దుచేయాలి

నర్సాపూర్, సెప్టెంబర్ 25: జీవో నెంబర్ 25ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్జీటీ ఫోరం మండల అధ్యక్షుడు గణేశ్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ (బాలికలు) కాంప్లెక్స్ సమావేశంలో ఎస్జీటీ ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. టీచర్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులు సవరించి 30 మంది పిల్లలున్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు పీఎస్‌హెచ్ఎం పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసనలో ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

నిజాంపేట, సెప్టెంబర్ 25: మండలంలోని నస్కల్‌లో పారిశుధ్య కార్మికులకు వైద్యురాలు హరిప్రియ, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీవో ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామం శుభ్రంగా ఉందంటే అందుకు పారిశుధ్య కార్మికుల కృషియేనని, వారి ఆరోగ్యం కూడా ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశవర్కర్లు సంతోష, రేఖ తదితరులు ఉన్నారు.

గ్యాస్ గోదాను తనిఖీ చేసి సిలిండర్ తూకం వేస్తున్న తహసీల్దార్ కృష్ణ

ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో తనిఖీలు

- ఏజెన్సీ అక్రమాలపై ఉన్నతాధికారులకు సమాచారం
- అక్రమాలపై నేడు విచారణ: తహసీల్దార్ కృష్ణ

వెల్దుర్తి, సెప్టెంబర్ 25: వెల్దుర్తిలోని ఎస్‌వీఆర్ ఇండెన్ గ్యాస్ అక్రమాలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తహసీల్దార్ కృష్ణ తెలిపారు. మండలంలోని దామరంచ గ్రామంలో ఎస్‌వీఆర్ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఖాళీ సిలిండర్లను రీఫిల్ చేస్తుండగా పట్టుకున్న ఘటనపై తహసీల్దార్, ఆర్ఐ జయభరత్‌రెడ్డితో కలిసి గోదాను బుధవారం తనిఖీ చేశారు. అక్కడున్న సిలిండర్‌ను తూకం వేసి చూశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఎస్‌వీఆర్ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది చేసిన అక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం అందించామన్నారు. నేడు వారు వచ్చి ఏజెన్సీలో తనిఖీ చేస్తారన్నారు. ఈ ఏజెన్సీలో అనేక అక్రమాలు జరిగాయని వినియోగదారులు ఆరోపించారు. వినియోగదారులకు తెలియకుండానే ఏజెన్సీ నిర్వాహకులు వారి పేరు మీద సిలిండర్ బుక్ చేసి బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.

బుక్ చేసేది వారే.. తీసుకునేది వారే..

మండలంలోని హస్తాల్‌పూర్ గ్రామానికి చెందిన గద్దె లక్ష్మీబాయి పేరుతో గతంలో పలుమార్లు గ్యాస్ సిలిండర్లు బుక్ చేసి, సిలిండర్‌లను తీసుకున్నట్లు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఏజెన్సీ నిర్వాహకులకు లక్ష్మీబాయి భర్త స్వామి విషయం చెప్పగా మరోసారి చూస్తామని తెలిపారు. మంగళవారం రాత్రి మరోమారు లక్ష్మీబాయి పేరుతో సిలిండర్ బుక్ చేసి, తీసుకున్నట్లు మెసేజ్ రావడం గమనార్హం. అధిక ధరలకు సిలిండర్లు విక్రయించడం, ఖాళీ సిలిండర్లను రీఫిల్ చేయడం లాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

కంటి ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్, సెప్టెంబర్ 25: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్, సరోజినీదేవి కంటి దవాఖాన ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డిపల్లిలో కంటి ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ శో భారాణి నిర్వహించారు. శిబిరంలో అంచల్ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ రా మ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్యామ్, అసిస్టెంట్ సెక్రటరీ రాజ్‌కుమార్, నర్సాపూర్ అంచల్ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, విష్ణు, వైద్యులు సాయిరఘువీర్, ప్రియాంక, ముషారత్ పాల్గొన్నారు.

వేగంగా కేసులు విచారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మల్టీజోన్-1ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 25: ప్రజా సేవ చేయడానికే పోలీస్ ఉద్యోగం చేస్తున్నామని మల్టీ జోన్-1 ఐజీపీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. పోలీస్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలన్నారు. జాతీయ రహదారుల వెంట, నర్సాపూర్ అటవీ ప్రాంత రహదారుల వద్ద నీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక

అక్షయ రతన్

పి.నవదీప్

రామాయంపేట, సెప్టెంబర్ 25: రాష్ట్ర జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు రామాయంపేటకు చెందిన విద్యార్థులు అక్షయరతన్, నవదీప్ ఎంపికైనట్లు యువజ్యోతి ఫుట్‌బాల్ కోచ్ సత్యనారాయణ బుధవారం తెలిపారు. మెదక్‌లో నిర్వహించిన అండర్ 17 ఫుట్‌బాల్ బాలుర పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారని పేర్కొన్నారు. అక్టోబర్ 3న భద్రాచలం, కొత్తగూడెంలో జరిగే అండర్ 17 విద్యార్థుల ఫుట్‌బాల్ పోటీల